నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం


www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 271 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 20 శుక్రవారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## లష్కర్‌గూడ గ్రామంలో మాజీ 6వ వార్డు సభ్యులు అల్లి కృష్ణయాదవ్ కుమారుడు కన్నె స్వామి అల్లి శివ శ్రీ అయ్యప్పస్వామి మొదటి పడిపూజ

అబ్దుల్లాపూర్‌మెట్/నగరనిజం : అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని లష్కర్ గూడ గ్రామంలో మాజీ 6వ వార్డు సభ్యులు అల్లి కృష్ణయాదవ్ కుమారుడు కన్నె స్వామి అల్లి శివ శ్రీ అయ్యప్ప స్వామి మొదటి పడిపూజ గురువారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ మహా పడిపూజకు ప్రధాన గురు స్వాములు నాగేష్ , బింగి దేవదాస్ గౌడ్, మునుకుంట్ల శ్రీధర్ గౌడ్ నేతృత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం గురు స్వాములు మాట్లాడుతూ...అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండి సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరారు. కన్నె సామి శివ మొదటి మహా పడిపూజ ఎంత ఘనంగా జరిగినందుకు చాలా సంతోషంగా ఉందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులపై ఉండాలని,అయ్యప్ప స్వామీ ఆశీస్సులతో ,గురుస్వామిలు ఆశీస్సులతో ఘనంగా నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, బంధువులు ,స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ సభ్యులు,మహిళలు,యువకులు, యువతలు, పిల్లలు ,అయ్యప్ప మాలదారులు, కన్నె స్వాములు, కత్తి స్వాములు, ఘంటస్వాములు , తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## గుండుమల్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన



నారాయణపేట,డిసెంబర్ 19,( నగర నిజం ):నారాయణ పేట జిల్లా, గుండుమాల్ మండలం దగ్గర ప్రపంచ మేధావి నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర మంత్రి అమితాషా ను తక్షణమే పదవి నుంచి బర్త రఫ్ చేయాలనీ మరియు అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వలనే అమితాషా కేంద్ర హెూం శాఖ మంత్రి ఆయినా విషయం మర్చిపోయారు అని తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య అన్నారు.గుండుమాల్ మండలం స్థానిక అంబెద్కర్ చౌరస్తా లోని అమితాషా చేసిన వాక్యాలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అంబేద్కర్ గారిని కించపరిచడం సరి కాదు అవమానం చేసే వాక్యాలను వెనక్కి తీసుకోవాలని కోరినారు.ఈ కార్యక్రమం లో వివిధ ప్రజా సంఘాల నాయకులు, విద్య వంతులు,సోలాపురం రమేష్ బాబు, బొర్ర వెంకటయ్య, పిరంగి శివన్న, పిరంగి దస్తయ్య, వేపూర్ రామకృష్ణ, గొండ్యాల వెంకటయ్య, మాల శ్రీనివాస్, సందనోళ్ల కృష్ణయ్య, బర్రె కృష్ణయ్య, నల్లగాళ్ళ కృష్ణయ్య, మాలేకాడి అంజి బాబు, వేపూర్ దస్తయ్య, సోలాపురం వెంకట్రాములు, మాల నర్సిములు, జోగామోళ్ళ వెంకటయ్య, మాల మొగులయ్య, కోళ్ళ గోపాల్, సోలాపురం పెంటప్ప, డబ్బు దస్తయ్య, దండు కృష్ణ ముదిరెడ్డి పల్లి, పి ఇ టి సాదిక్, వడ్ల శ్రీనివాస్, బొర్రా భారత్,బర్రె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**రాజ్యాంగ ప్రధాత డా. బి ఆర్ అంబేద్కర్‌ని అవహేళన చేస్తూ అమిత్ షా చేసిన వాక్యలను తీవ్రంగా ఖండిస్తున్నా నేడు అసెంబ్లీ సాక్షిగా అంబేద్కర్ విగ్రహం ఎదుట పీసీసీ అధ్యక్షులు, మంత్రులు ఎమ్మెల్యేలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ధర్నాలో పాల్గొని కేంద్రమంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్యసభలో ఆయన అంబేద్కర్ పై చేసిన వాఖ్యల పట్ల క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన్ను క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలంటూ, నినాదాలు చేశారు.**

## జాతీయ స్థాయిలో ఉత్తమ108 ఉద్యోగి అవార్డును సాధించిన పేట జిల్లా వాసి రాజ్ కుమార్




నారాయణపేట,డిసెంబర్ 19,( నగర నిజం ):నారాయణపేట మండల కేంద్రంలోని పేరపల గ్రామానికి చెందిన "రాజ్ కుమార్ " 108 అంబులెన్స్‌లో గత పది సంవత్సరాలు నుంచి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గావిధులు నిర్వహిస్తున్నాడు తన విధి నిర్వహణలో భాగంగా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, తెలంగాణ రాష్ట్రం నుంచి నియోనేటల్ అంబులెన్స్ లో "నవజాత శిశువును" రక్షించినందుకు జాతీయస్థాయిలో ఉత్తమ108 ఉద్యోగి అవార్డును జీవీకే ఈఎంఆర్ఐ ఫౌండర్ చైర్మన్ జీవీ కృష్ణారెడ్డి మరియుతెలంగాణ రాష్ట్ర108 స్టేట్ హెడ్ "ఖలీదు చేతుల మీదుగా హైదరాబాదులోని తాజ్ కృష్ణ హెూటల్లో అందుకోవడం జరిగింది ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగి అవార్డు మన నారాయణపేట జిల్లాకు రావడం అనేది ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవికుమార్ గారు మరియు జిల్లా ప్రోగ్రాం అధికారి రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన రాజ్ కుమార్‌ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరియు వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఎంతగానో అభినందించారు.

## మాల మహానాడు కార్యవర్గం అరెస్ట్ అక్రమం



నారాయణపేట,డిసెంబర్ 19,( నగర నిజం ):మాల మహానాడు మక్తల్ మండల కార్యవర్గాన్ని పోలీసులు అరెస్ట్ చేశారు.మండల అధ్యక్షుడు బాలు బండారి ఎస్సీ రిజర్వేషన్ అడ్డుకునేందుకు చలో అసెంబ్లీ పిలుపు మేరకు ముందస్తు అదుపులోకి తీలుకొని నిలువరించారు.ప్రభుత్వం పాసిస్ట్ విధానాలు అవలంబిస్తున్న తీరు శోచనీయం అని బండారి బాలు ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని ఇలాంటి అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరు అని పేర్కొన్నారు. మాల మహానాడు మండల క్రియాశీల కార్యకర్త బండారి ఆనంద్ మాట్లాడుతూ పోలీసులు ప్రభుత్వం కు వత్తాసు పలుకుతూ ఏకపక్షంగా ఉండటం సబబు కాదని ప్రజాపక్షం ఉండాలని హితవు పలికారు.అరెస్ట్ అక్రమం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం దళిత ఉద్యమాలను అణచివేత తో నియంతను తలపిస్తుంది అని ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బండారి చెన్నప్ప, బండారి మాధవ్, బండారి బసప్ప, బండారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ధన్వాడలో రాస్తారోకో

- చాయ్ అమ్మే వ్యక్తిని ప్రధానమంత్రిని చేసిన ఘనత అంబేద్కర్ గారిది!
- హెూమ్ మంత్రి అమిత్ షాను తక్షణమే భర్తరఫ్ చేయాలిలి
- అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ నల్ల బ్యాడ్జీ లు ధరించి నిరసన తెలిపిన బీఎస్పీ!
- బాబాసాహెబ్ జోలికి వస్తే కబర్దార్!
- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



నారాయణపేట,డిసెంబర్ 19, ( నగరనిజం) :పార్లమెంటులో అంబేద్కర్‌ని అవమాన పరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను తక్షణమే మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర అమిత్ శా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ బీఎస్పీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాయ్ అమ్మే వ్యక్తిని కూడా ప్రధానమంత్రిగా చేసిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్‌కి ఉన్నదని గుర్తు చేశారు.దేశంలోని బహుజన కులాలకు అంబేద్కరే అసలైన దేవుడన్నారు.అంబేద్కర్ గారిని అవమాన పర్చడం అంటే దేశంలోని నూట నలభై కోట్ల మంది ప్రజలను అవమానపరచడమే అన్నారు. బాబా సాహెబ్ రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర పన్నుతున్నదని అది పార్లమెంటు సాక్షిగా బయటపడిందన్నారు.అంబేద్కర్ భిక్షతో అమిత్ శా హెూమ్ మంత్రి అయ్యాడని ఈ విషయం అమిత్ షా గుర్తు పెట్టుకోవాలన్నారు.బాబా సాహెబ్ జోలికి వస్తే కబర్ధార్ అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.వెంటనే దేశ ప్రజలకు అమిత్ శా క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుండి తప్పుకోవాలన్నారుఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జీ వెంకటేష్ ముదిరాజ్,బీఎస్పీ మండల అధ్యక్షులు రవి యాదవ్,మండల కో ఆర్డినేటర్ గుర్రం రాజు,మండల కోశాధికారి జడల బాల్ రాజ్, సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్,మైనారిటీ కన్వీనర్ సయ్యద్ మహమూద్, బీఎస్పీ నాయకులు అరవింద్,కురుమూర్తి, మోగులయ్య,అజయ్ కుమార్,వెంకటేష్, బాను,గౌతం,గంధం రాజు, లద్దల భాస్కర్,నవీన్,నరేందర్,నరేష్,బాలు,కథలయ్య, నర్సింలు,కృష్ణ, బాల చందర్, తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను హెూం మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి - రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

- అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బషీర్ బాగ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నేతల ఆందోళన
- ఆందోళనలో పాల్గొన్న పీసీసీ ఎస్సీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ నరేందర్






రాజేంద్రనగర్, డిసెంబర్ 19(నగరనిజం ప్రతినిధి): పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా. ను తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ డిమాండ్ చేశారు. బాధ్యత గల హెూం మంత్రి పదవిలో ఉన్న అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం నాడు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతలు ఆందోళన చేపట్టారు. ఆందోళనలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్... అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షా కు హెూం మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. తక్షణమే అమిత్ షా భారతజాతికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్ ను అవమానపరిచేలా పార్లమెంటు సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే కేంద్ర హెూం శాఖ పదవి నుండి తప్పించాలని నరేందర్ ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రకటించారు.




నగరనిజం

20 శుక్రవారం,డిసెంబర్,2024

# తెలంగాణ వారసత్వ సంపదను ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేస్తాం- మంత్రి జూపల్లి కృష్ణారావు-

- ప్రపంచ పర్యాటకులకు తెలంగాణ పర్యాటక ప్రదేశాలను పరిచయం చేయడానికే ఎయిర్ పోర్ట్ లో సమాచార కేంద్రం
- శంషాబాద్ విమానాశ్రయంలో పర్యాటకశాఖ సమాచార కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభోత్సవం లో పాల్గొన్న టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎయిర్పోర్ట్ సీఈవో ప్రదీప్ పాణికర్, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి,పర్యాటకశాఖ ఎండీ ప్రకాష్ రెడ్డి











రాజేంద్రనగర్, డిసెంబర్ 19(నగరనిజం ప్రతినిధి):ప్రపంచ పర్యాటక ప్రేమికులకు తెలంగాణ వారసత్వ సంపదను పరిచయం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. దేశ విదేశాలతో పాటు ప్రపంచ దేశాల నుండి భాగ్య నగరాన్ని సందర్శించే పర్యాటకులకు తెలంగాణ పర్యాటక ప్రదేశాలపై సమగ్ర సమాచారాన్ని అందించాలనే లక్ష్యంతో శంషాబాద్ విమానాశ్రయంలో టూరిజం సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని విమానాశ్రయం అరైవల్ ప్రాంగణంలో తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమాచార కేంద్రాన్ని గురువారం నాడు పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శంషాబాద్ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పాణికర్, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ (ఐపీఎస్) ప్రకాష్ రెడ్డి తో కలసి లాంచనంగా ప్రారంభించారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి జూపల్లి... దేశ విదేశాల్లో ఎక్కడా లేనివిధంగా 100,150 కిలోమీటర్ల పరిధిలో అనేక చారిత్రక కట్టడాలు కలిగి ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో చారిత్రక సంపదతో పాటు చారిత్రక ఆలయాలు, నదీ జలాలు, జలపాతాలు ఎన్నో ఉన్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు. అయితే తెలంగాణలో ఉన్న అద్భుత పర్యటక ప్రదేశాలతో పాటు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, విభిన్న రుచులను ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని ప్రకటించారు. ఈ నేపథ్యంలో దేశ విదేశాల నుండి హైదరాబాద్ నగరాన్ని సందర్శించే పర్యాటకులకు రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల సమాచారాన్ని అందించాలనే లక్ష్యంతో శంషాబాద్ విమానాశ్రయంలో టూరిజం శాఖ సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు. దీనివల్ల తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**● నయా టూరిజం పాలసీతో తెలంగాణ రూపురేఖలు మారుతాయి - చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో టూరిజాన్ని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం ఈ నెలాఖరులోగా సరికొత్త పాలసీని ప్రారంభించబోతుందని తెలంగాణ టూరిజం శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ప్రకటించారు. ఈ విషయాన్ని ఇప్పటికే అసెంబ్లీ వేదికగా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. టూరిజం శాఖ నయా పాలసీ తో జాతీయస్థాయిలో తెలంగాణ పర్యాటక రంగానికి పెద్దపీట దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**● ఎయిర్పోర్ట్ సీఈవో ను ఘనంగా సన్మానించిన మంత్రి జూపల్లి**

ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పాణికర్ తో పాటు పలువురు టూరిజం శాఖ అధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్
- వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ చేసిన. జిల్లా ఎస్పీ.
- గ్రేవ్ ఫైల్స్ తనిఖీ, పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి.
- ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, బాధితులకు న్యాయం చేయాలి












నారాయణపేట, డిసెంబర్ 19, ( నగర నిజం):గురువారం ఉదయం పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ చేసి ఆఫీస్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్లో ఉన్న గ్రేవ్ కేసులు, కేసుల పురోగతి పెండింగ్ ఉన్న కేసులను తగ్గించాలని సూచించారు. కేసుల దర్యాప్తు, వర్టికల్స్ పనితీరు కేసుల వివరాలను ఆన్లైన్ నిర్వహణ వంటి వాటిని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పోలీస్ సిబ్బందితో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్లో వర్క్ లోడ్ ఎక్కువగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరు కష్టపడి బాగా పని చేయాలని అందరూ లోకల్ పరిధిలోనే ఉండాలని సూచించారు. నూతనంగా వచ్చిన కానిస్టేబుల్స్ అందరు పోలీస్ స్టేషన్లో ప్రతి వర్టికల్స్ పై అవగాహన కలిగి ఉండి రొటేషన్ వైస్ గా అన్ని విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే సాంకేతిక వ్యవస్థపై దృష్టి సారించాలని, పోలీస్ శాఖ లో వస్తున్న నూతన ఆప్స్, పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలనుపరిశీలించారు.పాత వాహనాలను, కండం అయిన వాటిని పోలీస్ హెడ్ క్వాటర్స్ కు పంపించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.... జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని, ప్రాపర్టీ నేరాలనియంత్రణపై దృష్టి సారించాలని తెలిపారు. పాత నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయాలని ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి చర్యలు తీసుకోవాలి, సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్స్ సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాటు చేయాలని అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలని, ఆకస్మికంగా నాక బంది నిర్వహించాలని మరియు ఆరుబయట మద్యం సేవించే వారిపై, మహిళలను వేధించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా లో ఎక్కడైనా పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు పూర్తి భరోసా ధైర్యం ఇచ్చేలా పోలీసు ఇన్వెస్టిగేషన్ నిర్వహించాలని అన్నారు. ఫిర్యాదుదారులకు కేసుకు సంబంధించిన పూర్వపరాలను ఎప్పటికప్పుడు బాధితులకు వివరించాలని తెలిపారు. కేసుల దర్యాప్తు బాగా నిర్వహిస్తేనే నేరాల్లో నింధితులకు శిక్షలు పడతాయని తద్వారా నేరాలు తగ్గుతాయని అన్నారు నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయాలని సిబ్బందికి తెలిపినారు. ఫిర్యాదులపై త్వరగా స్పందించకపోయిన, కేసుల దర్యాప్తులో అలసత్వం చూపిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిర్యాదుదారుడు నేరుగా పోలీసు స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేసేలా స్నేహపూర్వక వాతావరణ కల్పించాలి అన్నారు. బాధితుడు జిల్లాలో ఏ పోలీసు స్టేషన్ కైనా ఏ సమయంలోనైనా, ఏ విధంగానైనా పోలీసు స్టేషన్ కు వస్తే త్వరితగతిన స్పందించి ఒకే రకమైన స్పందన చూపాలని బేసిక్, విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని సిబ్బందిని కోరారు.ప్రతి ఫిర్యాదుపై వెంటనే కేసు నమోదు చేయాలని, ఫ్రీ ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయాలని అన్నారు. సమస్యలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి అని అలాంటి వారిపై నిఘా ఏర్పాటు చేసి అవసరమైతే షీట్స్ ఓపెన్ చేయాలని అన్నారు. దొంగతనాల నివారణ కోసం సీసీ కెమెరాలను పెంచడం మరియు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మత్తు పదార్థాలు, గుట్కా, గంజాయి లాంటి నిషేధిత పదార్థాల అమ్మకాలు, అక్రమ రవాణా నిరోదించడం కోసం సిబ్బంది బాగా పని చేయాలని అన్నారు. మహిళల రక్షణ కోసం, సైబర్ నేరాలపై షీ టీమ్స్, లోకల్ పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రాపర్టీ నేరాలు జరగకుండా విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాజు, కృష్ణ దేవ్, రేవతి, ఏ ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

**దిష్టిబొమ్మ దగ్ధం**



నారాయణపేట, డిసెంబర్ 19, ( నగర నిజం):నారాయణపేట జిల్లా అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిన్నటి పార్లమెంటు సమావేశాలలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నామాన్ని మళ్లీ మళ్లీ స్మరించడం కంటే దేవుడిని స్మరిస్తే ఏడు జన్మలకు సరిపడా స్వర్గమైన దొరుకుతుందని కేవలం నమ్మకానికి మాత్రమే పరిమితమైన దేవుడికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి మధ్య పోలిక చూపుతూ అంబేద్కర్ గారిని అవమానపరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గారి వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తలో కేంద్ర హెూం మంత్రి అమీషా గారి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.

# మాధవ్‌ను సన్మానించిన అంబేడ్కర్ జాతర కమిటీ



నారాయణపేట జిల్లా : నారాయణపేట జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఇటీవల ఎన్నికైన టి.మాధవ్ ను గురువారం అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంబేద్కర్ జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి ఈశ్వరమ్మ అంబేద్కర్ జాతర కమిటీ నాయకులు రమేష్ ,చంటి, పాండు ,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె







నారాయణపేట, డిసెంబర్ 19 (నగర నిజం):గత 8రోజులుగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్ దగ్గర కొనసాగుతుంది నేడు వంటావార్పు ద్వారా తమ నిరసన తెలపడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహా,వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బలరాం,కమ్యూనిస్టు నాయకులు కాశినాథ్,నారాయణ,వెంకటేష్,నర్సింహా లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారికి చాలీచాలని జీతాలు అందిస్తున్నారు గత సంవత్సరం ఉద్యమం చేసే సందర్భంగా అప్పటి పీసీసీ అధ్యక్షులు ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి గారు మీ సమస్యలు తీరుస్తాం అని మీకు మాట ఇచ్చారు. వాటికోసం సమగ్ర ఉద్యోగుల సమ్మె నేడు 8వ రోజు కు చేరుకుంది మీరు ఉద్యమం చేయటం కోసం పునుకున్నాం కావున నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు మీ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుంది ప్రభుత్వం ఈరోజు లేక రేపు అన్న మీ సమస్యలు తీరుస్తుంది కావున మీరు వెనుకంజ వేయాల్సిన అవసరం లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లాగౌడ్, రాజశేఖర్, రాజు,గౌరమ్మ, శాలిని,గంగమ్మ,విజయ,రాజ్యలక్ష్మి, మహిపాల్, లక్ష్మణ్,శశికాంత్,రాములు, నవీన్,నరేష్,రాజేష్,యుగంధర్, మనోహర్ లు పాల్గొన్నారు.

# నేడు యాచారంలో సీపీఐ(ఎం) మండల మహాసభలు

- మహాసభకు సీపీఐ(ఎం) నాయకులు భారీగా తరలిరావాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు చందూనాయక్ పిలుపు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 (నగరనిజం) : యాచారం మండల కేంద్రంలో నేడు శుక్రవారం డీఎస్ఆర్ గార్డెన్ లో జరగనున్న సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. చందునాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...సీపీఐ(ఎం) మండల మహాసభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్వెస్లీ, పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మధుసూదన్ రెడ్డి, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. సీపీఐ(ఎం) పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఎర్రజెండా నాయకత్వాన ప్రతి గ్రామంలో భూములు పంచిన ఘనత సీపీఐ(ఎం) పార్టీకే ఉందని తెలిపారు. మండలంలో ఉన్న ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తులో పోరాటానికి సిద్ధం కావడానికి ఈ మహాసభ జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిపక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) నిర్వహించే పోరాటాలకు ప్రజలు అందరు భాగస్వామ్యంలో పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. మహాసభకు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# -అమిత్‌షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి- ఏఐటీయూసీ నేత పానుగంటి పర్వతాలు

**● భారత జాతికి అమిత్ షా క్షమాపణ చెప్పాలని పర్వతాలు డిమాండ్**



రాజేంద్రనగర్, డిసెంబర్ 19(నగరనిజం ప్రతినిధి):రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. ఒక బాధ్యత గల హెూం మంత్రిగా ఉన్న అమిత్ షా రాజ్యసభ సాక్షిగా రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం అని ఆయన గురువారం నాడు ఒక ప్రకటనలో విమర్శించారు. ఆర్ఎస్ఎస్ భావజాలం, మనువాద సంస్కృతి కారణంగానే అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారని ఆయన విమర్శించారు. అమిత్ షా వ్యాఖ్యలను బట్టి భారతీయ జనతా పార్టీ తో పాటు ఆర్ఎస్ఎస్ కు త్రివర్ణ పతాకం, అశోక చక్రం మీద ఉన్న విశ్వాసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై లేదని తేటతెల్లమైందని పానుగంటి పర్వతాలు వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్ కార్యాలయం పై 50 ఏళ్లపాటు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడానికి ఇష్టపడలేదని ఈ నేపథ్యంలో మహాత్మా గాంధీ హత్య తర్వాత అప్పటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలో ఆర్ఎస్ఎస్ ను షేదించిన విషయాన్ని ఎవరు మర్చిపోలేరన్నారు. అయితే ఆ తర్వాత భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తామని ఆర్ఎస్ఎస్ ప్రకటిస్తే గాని దానిపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయలేదన్న సంగతిని భారతీయ జనతా పార్టీ నేతలు గుర్తుంచుకోవాలని పానుగంటి పర్వతాలు చెప్పారు. ఈ తరుణంలో ఆర్ఎస్ఎస్ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం గవనార్హం అని ఆయన మండిపడ్డారు. అంబేద్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా తక్షణమే జాతి ప్రజలకు బే షరతుగా క్షమాపణలు చెప్పాలని పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. అంతేకాకుండా అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నారాయణపేటలో నాలుగవ రోజు సీఎం కప్ ఆటల పోటీలు









నారాయణపేట, డిసెంబర్, 19 (నగర నిజం): సీఎం కప్ లో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక మినీ స్టేడియం క్రీడా మైదానంలో జిల్లాస్థాయి ఖో ఖో ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. బాలికల విభాగంలో 14, బాలుర విభాగంలో 14 జట్లు పాల్గొన్నాయి. డివైఎస్ఓ శెట్టి వెంకటేష్ పర్యవేక్షణలో సాయంత్రం వరకు నిర్విరామంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ కార్యదర్శి గౌడుగు నరసింహులు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, వ్యాయామదర్శకులు పారిజాత, కృష్ణవేణి, స్వప్న, రూప, మీనా కుమారి, రత్నయ్య, శ్రీధర్ గౌడ్, మౌలాలి, నరసింహారెడ్డి, వెంకటేష్, నెల్సన్, నవీన్, చక్రవర్తి, జగదీష్ గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. పేటను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలి– మాజీ డిసిసి అధ్యక్షులు నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి. నారాయణపేట ను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలని మాజీ డిసిసి అధ్యక్షులు మరియు నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. సీఎం కప్ లో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నాలుగవ రోజు గురువారం నాడు స్థానిక మినీ స్టేడియం క్రీడా మైదానంలో ఖో ఖో పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తూ ఉండాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి జాతీయస్థాయి లో స్కేటింగ్ ఆడారని అంతేకాకుండా రాష్ట్ర స్థాయిలో బాస్కెట్బాల్ క్రీడలో ప్రతిభను కనబరిచారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒలంపిక్ హబ్ గా మార్చాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. అందుకే ఇటీవల స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పడానికి కృషి చేశారన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించాలన్నారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి మక్తల్ మండలం, రెండవ బహుమతి కృష్ణ మండల్, బాలుర విభాగంలో మొదటి బహుమతి నారాయణపేట మండల్, ద్వితీయ బహుమతి మద్దూరు మండల్ కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, గందే చంద్రకాంత్, మాధవరెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# స్టార్ మాలో 'మూడో సీజన్‌తో ముస్తాబైన'ఇస్మార్ట్ జోడి'




హైదరాబాద్ డిసెంబర్ 19 (నగరనిజం న్యూస్ ) ప్రేమ..భాషతో పని లేని పదం.. మాట చెప్పలేని పదం.. కళ్ళకు మాటలు నేర్పే పదం.. పెదాలతో ఓనమాలు దిద్దించే పదం.. ప్రేమ!! అది ఓ మ్యాజిక్. ఆ మ్యాజిక్ తో స్టార్ మా "ఇస్మార్ట్ జోడి సీజన్ 3"ని ప్రారంభిస్తోంది. గత రెండు సీజన్లు విజయవంతంగా ముగించుకుని ఇప్పుడు సరికొత్తగా మూడో సీజన్ తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. టెలివిజన్ ప్రయోక్త గా, షో నిర్వాహకుడిగా, సినిమా దర్శకుడిగా, వివిధ ప్లాట్ ఫార్మ్ లో ప్రేక్షకుల్ని సమ్మోహన పరచి, స్పష్టమైన ముద్ర వేసిన ఓంకార్ "ఇస్మార్ట్ జోడి సీజన్ 3"ని మరింత ట్రెండీ గా, తరాలతో పాటు మారుతున్న అభిరుచుల్ని కూడా ఆకర్షించేలా అందించబోతున్నారు. సెలబ్రిటీ జంటల మధ్య అనుబంధానికి, అన్యోన్యతకి, అనురాగానికి కావాల్సినంత వినోదం కలిపి ఓ కొత్త ఫార్ములాతో రాబోతోంది "ఇస్మార్ట్ జోడి సీజన్ 3". ఏకాగ్రతకి పరీక్ష "ఇష్మార్ట్ జోడి సీజన్ 3". స్టార్ మా లో ఈ శనివారం రాత్రి 9 గంటలకు "గ్రాండ్ లాంచ్ ఈవెంట్" తో ఈ షో ప్రారంభం కానుంది. ప్రతి శని, ఆదివారాల్లో రాత్రి 9 గంటలకు ఈ షో ప్రసారం కానుంది.

# దళితరత్న రేనికుంట్ల ఎల్లయ్యకు సేవా భూషణ్ పురస్కారం ప్రదానం



హైదరాబాద్ డిసెంబర్ 19 (నగరనిజం న్యూ స్) :ఆల్ ద బెస్ట్ ఆర్ట్ అకాడమీ 19వ వార్షికోత్సవం సందర్భంగా సేవా స్వర్ణ నంది, సేవా భూషణ్, ఉపాధ్యాయ రత్న నేషనల్ అవార్డులను ప్రధానం చేశారు బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమానికి హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ జి.చంద్రయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి అవార్డులను ప్రధానం చేశారు.సీనియర్ పొలిటిషన్, సీనియర్ దళిత నాయకుడు, దళితరత్న, సేవ రత్న, దళిత కళ్యాణ వేదిక అద్యక్షులు రేణిగుంట ఎల్లయ్యకు 2024 సంవత్సరానికి గాను సేవా భూషణ్ పురస్కారాన్ని జస్టిస్ జి చంద్రయ్య రేనికుంట్ల ఎల్లయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా రేణిగుంట ఎల్లయ్య మాట్లాడుతూ తమ దళిత కళ్యాణ వేదిక ఆధ్వర్యంలో దేశాంతర, కులాంతర, మతాంతర, వర్గాంతర, అన్ని కులాల వారికి ఇప్పటివరకు 5616 వివాహాలు చేసి సమాజంలో తమకంటూ గుర్తింపును తెచ్చుకున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా మా సంస్థ ద్వారా చట్టరీత్యా విడాకులు పొందినవారు మరియు అకాల మరణంతో చనిపోయిన భార్యాభర్తలు కోల్పోయిన అభిలాష గల స్త్రి పురుషులకు కూడా వివాహం జరిపించనునట్లు తెలిపారు.అంతే కాకుండా దళితులను వివాహం చేసుకున్న వారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారిచే రెండు లక్షల 50 వేల రూపాయలు ఉచితంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఇది కేవలం సమాజంలోని కుల నిర్మూలన అంటరానితనం కుల వివక్ష, వరకట్న నిషేధం రూపుమాపటం కోసం తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.తమ సీవా కారుయక్రమాలను గుర్తించి సేవా భూషణ్ అవార్డును అవార్డ్ ను తనకు ఆల్ ద బెస్ట్ ఆర్ట్ అకాడమీ వారికి కృత్ఙతలు తెలిపారు.

# మార్కెట్ కమిటీ పాలకవర్గ నియామకంలో యువతకు పెద్దపీట

- దాదాపు 7 మంది యువకులకు అవకాశం కల్పించడం హర్షణీయం
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతరమోని రాజు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ పాలకవర్గ నియామకంలో యువతకు పెద్ద ఎత్తున అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతరమోని రాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ నియామకంలో దాదాపు వైస్ చైర్మన్ తో కలిపి 7 మంది యువకులకు అవకాశం కల్పించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అందుకు సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి నాయకుడు యువకులను తమ అవసరాల కోసం వెంట తిప్పుకొని వాడుకొని వదిలేయడం చూస్తున్నామని, కానీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి యువతను గుర్తించి మార్కెట్ కమిటీలో స్థానం కల్పించడం ఎంతో హర్షించదగ్గ విషయమని తెలిపారు. యువత కూడా రాజకీయాల్లోకి రావాలని కోరారు. ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా మంకాల కరుణాకర్, డైరెక్టర్లుగా రాజు, శ్రీశైలం, లింగం, రాఘవేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మల్లికా వీళ్లంతా దాదాపు 40 ఏళ్ల లోపే కావడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఏ రంగంలో అయిన సరే యువతకు అవకాశం కల్పిస్తేనే ఆ రంగం అన్ని రంగాల్లో దూసుకెళ్తుందని తెలిపారు. రైతుల శ్రేయస్సు,సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రైతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. రైతులకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన మాల మహానాడు నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు




(నగరనిజం) డిసెంబర్ 19 తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మాల మహానాడు నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టేందుకు రాయికొడ్ మండల మాల మహానాడు అధ్యక్షులు మోహన్, ఉపాధ్యక్షులు విఠల్, ప్రధానకార్యదర్శి దుర్గారం మరియు మండలం లోని వివిధ గ్రామాల మాలలు, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయల్దేరిన నాయకులను రాయికొడ్ మండల పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాయికొడ్ మండల మాల మహానాడు సంఘం అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ,ముందస్తు అరెస్టులతో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు రేవంత్ సర్కార్ కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టేందుకు బయలుదేరిన మాలలను ఎక్కడికక్కడ పోలీసులు గృహనిర్బంధన చేస్తున్నారన్నారు. అరెస్టులకు పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. శాంతియుత ప్రజా ఉద్యమాలపై పోలీసులచే ఉక్కు పాదం మోపడం సరికాదన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసనకు మద్దతు తెలిపి బయలుదేరిన మాలలను అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ నిరంకుశ ధోరణిని విధానాలను చలో అసెంబ్లీ కార్యక్రమంలో ద్వారా తప్పకుండా చాటి చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల మహానాడు నాయకులు శ్రీనివాస్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెక్రెటేరియలో మెదక్‌జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఫిర్యాదు




(హావేళ్ళి ఘణపూర్ మండలం/మెదక్ నగర నిజం ప్రతినిధి) : నవంబర్ 19. మెదక్ డివిజనల్ ఎఫ్ఆర్ఓ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మనోజ్ కుమార్ అవినీతికి పాల్పడుతున్నటువంటి వీరి పై చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సామాన్య.గిరిజన దళితులకు . గత పూర్వకాలం నుండి హక్కు కలిగినటువంటి భూములను సాగు చేస్తున్నటువంటి ప్రజలను వేధిస్తున్నారు. ప్రభుత్వఫారెస్ట్ భూముల ఆక్రమణ.కబ్జాకు విపరీతంగా అక్రమిస్తుంటే అక్రమదారులను కొమ్ము కాస్తూ. అవినీతికి పాల్పడుతున్న జిల్లా కలెక్టర్ యంత్రాంగం పట్టించుకునే వారు లేరన్నారు గతంలో జరిగినటువంటి. భూకబ్జాల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కబ్జాదారుల నుండి పెద్ద ఎత్తున కమిషన్లు తీసుకోవడం ఆనవాయితీగా మెదక్ ఫారెస్ట్ అధికారులు ఆనవాయిదిగా అలవాటైంది జిల్లా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రకృతి చెట్లపై అశ్రద్ధ కారణంగా ప్రభుత్వ చెట్లను వ్యాపారవేతలు.విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా నరుకుతుంటే వారి నుండి పెద్ద ఎత్తున కమిషన్లు తీసుకుంటూ ప్రభుత్వం పరిధిలో సక్రమంగా ఉన్న చెట్లను అర్ధరాత్రిలో నరికి లారీల్లో బ్లాక్ మార్కెట్లోకి తరలిస్తున్నారు.చెట్ల విచ్చలవిడిగా నరికివేతకు ఇరువైపులా రోడ్డు డెవలప్మెంట్ కొరకు నిబంధానాలను సంబంధించి గతంలో సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వాలు పాటిస్తుంటే. మెదక్ జిల్లా ఫారెస్ట్ అధికారులు మాత్రం నిబంధనలు విరుద్ధంగా రోడ్డు పనులు జోరుగా సాగించడంలో కాంట్రాక్టర్ తో కుమ్మక్కై కమిషన్ల పరంగా అక్రమాల ఆర్థిక లావాదేవీలను సాగిస్తున్నారని అన్నారు పెద్ద ఎత్తున అవినీతి నిందారోపణలు అధికారుల ప్రజల మధ్య సమన్వయ లోపాలు విభేదాలు వ్యక్తమవుతున్నాయి అని సెక్రటేరియట్ లో .ఫిర్యాదులో హైదరాబాద్ అడవి శాఖ సంబంధించిన పై అధికారులకు వివరించారుకావున ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మనోజ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు. తెలంగాణ రాష్ట్ర ఉన్నతమైన అధికారులు మనోజ్ కుమార్ పై కఠినమైన చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు – జాతీయ అటవీ విధానం ప్రకారం అడవులు 33% చేరుకోవడానికి ముమ్మర కృషి జరగాలి. అందులో మెదక్ జిల్లా ప్రభుత్వ అధికారులు ముమ్మరంగా.పరిరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు పర్యావరణకాపాడాల్సిందిగా కోరారు స్వచ్ఛతను దెబ్బ తీస్తున్న మెదక్ జిల్లాలో ఫారెస్ట్ ఆఫీసర్లపై పర్యవేక్షణ నిగ నిరంతరం ఉంచాలని ఫిర్యాదులో కోరారు విశ్వవాయువులు. జిల్లాలో అర్ధాంతంగా కాలుష్యం మెదక్ జిల్లా ప్రజలపై స్థానికంగా. విజమిస్తుందని. ఇకనైనా పూర్తిస్థాయిలో నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు చెట్ల సంరక్షణకు సోయిలేని కొందరు మెదక్ జిల్లా ప్రధానంగా ఉన్నటువంటి స్వచ్ఛమైన పనితీరును పక్కదారి పట్టిస్తూ కాంట్రాక్టర్లకు విచ్చలవిడిగా చెట్లను నరికివేత కు అనధికారికంగా అనుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తే ముందు ముందు ప్రమాదం పొంచి ఉంది మెదక్ ప్రాంతం నగరాలలో కనీసం కాలుష్య రైతంగ తీర్చిదిద్దాలి . పర్యావరణాన్ని జిల్లా యంత్రాంగం కాపాడాల్సిందిగా హైదరాబాద్ సెక్రటేరియట్ లో. ఫిర్యాదు చేశారు –ప్రకృతి పరిరక్షణకు చెట్ల పెంపకం పౌర సమాజ స్థానిక అందరి ప్రజల కనీస నైతిక బాధ్యత అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం అస్తగల బాలరాజ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు నాయకులు సంజీవులు కిరణ్ నరేందర్ ప్రభాకర్ యేసు నవీన్. కృష్ణ ప్రవీణ్ నాయకులు. అక్రమ చెట్లను నరికివేతను ఎందుకు మెదక్ స్థానిక ప్రజలు ప్రశ్నించకూడదు ఎన్నో కనుమెరుగైనవి జీవరాసులను సవిష్టికంగా కాపాడుకోవాలని అందరూ సంరక్షించుకుంటామని ఫిర్యాదులు పేర్కొన్నారు.

# కార్మిక కుటుంబ సభ్యులకు సంక్షేమం కోసం లేబర్ సెల్ కృషి అభినందనీయం



- ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు మెంబర్ డా గోంగళ్ళ సంజీవ రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 19 (నగరనిజం న్యూస్) : కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు సంక్షేమం కోసం కర పత్రాల ద్వారా ప్రయోజనం చేస్తున్న టిపిసిసి లేబర్ సెల్ నాయకుల కృషి అభినందనీయమని ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ మరియు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి మెంబర్ డా గోంగళ్ళ సంజీవ రెడ్డి అన్నారు. టి. పి. సి. సి. లేబర్ సెల్ ద్వారా తెలంగాణ లో అన్ని జిల్లా లో నియోజకవర్గాల వారిగా కర పత్రాల ద్వారా సభలు ద్వారా, తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులు, మరియు , అన్ని వాణిజ్య సంస్థలో, పరిశ్రమల లలో పని చేసే అర్హులైన కార్మికుల సంక్షేమం కోసం కార్మిక సంక్షేమ మండలి ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, భీమా పథకాలు, సామజిక భద్రత కోసం, కార్మికుల హక్కుల కోసం మొదలగు ప్రాయోజనాలు కార్మికుల కు వారి కుటుంబ సభ్యులకు వాటి ప్రయోజనాలు లబ్ధిపొందడం కోసం కార్మికులకు అవగాహన కార్యక్రమాలు టి.పి.సి.సి. లేబర్ సెల్ ద్వారా చేపట్టి శ్రమించి కస్టపడి పని చేస్తున్న చేస్తున్న లేబర్ సెల్ నాయకులకు అభినందనలు తెలిపారు. మీరు కూటమిగా, ఏర్పడి బృందాలుగా గా మీరు కలిసి ప్రచారం చేస్తే మనం అద్భుతమైన విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో గోంగళ్ళ సత్యజీత్ (ఐఎన్టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ AP&TG కుమార్ జై మంగల్ MLA ఝర్కండ్ ప్రెసిడెంట్ ఐఎన్టియుసి ఝూర్కండ్ ) రాంబాగ్ ప్రకాష్ గౌడ్ (చైర్మన్ లేబర్ సెల్ ) సప్పిడి భాస్కర్ ( కోర్డినేటర్ సోషల్ మీడియా ) గోకర్ల లక్ష్మి నారాయణ ( ఆర్గనైజింగ్ సెక్రటరీ ) ఆయిల శ్రీధర్ గౌడ్ ( ఆర్గనైజింగ్ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అర్హులైన పేదవారికి ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

• దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



అక్బర్ పేట భూంపల్లి మండలం, డిసెంబర్, 19,(నగర నిజం): మండల కేంద్రము లో ఇల్లు లేని వారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో ఇల్లు లేదని దరఖాస్తు చేసుకున్నా వారి ఇంటి వద్దకు వెళ్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వంశీ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బాల్తే వెంకటేశం, కూతురి చందు, తిప్పనబోయిన విజయ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు వైర్లకు చేరుకు పంట దగ్ధం అయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు



(హావేళ్లి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 19. హావేళ్లి ఘణపూర్ మండలం లోని భూపతోపూర్ హై పవర్ కరెంటు వైర్లు తాకి ఆరు ఎకరాల చేరుకు పంట దగ్ధం అయింది.రైతులు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం వేంటనే కరెంటు వైర్లకు దగ్ధం అయిన చేరుకు పంట కు నష్టపరిహారం చెల్లించాలని రైతులను ఆదుకోవాలని వారు అవేదన వ్యక్తం చేశారు.చేరుకు పంట దగ్ధం అయిన రైతులు మాదిగ సంజీవులు ఎకరా,మాదిగ నరసింహులు ఎకరా,సాదుల రమేష్ ఎకరా,పున్నం భూమేష్ మంద సాయిలు ఎకరా లంబాడి నాజీ మూడెకరాలు పంట నష్టం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# గుంతల మయంగా మారిన రోడ్డుకు మరమత్తులు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 ( నగరనిజం ) : యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నుంచి మల్కీజ్ గూడ గ్రామానికి వెళ్ళే రోడ్డు పలుచోట్ల గుంతల మయంగా మారి వాహనదారులకు నిత్యం నరకం చూపెడుతోంది. గుంతల మయంగా మారిన రోడ్డుతో అటు వాహనదారులు ఇటు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇది గమనించిన ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ ఆడాల వరలక్ష్మి గణేష్ తన సొంత ఖర్చులతో గురువారం ట్రాక్టర్లతో ద్వారా మట్టి కొట్టించి గుంతలలో మట్టి నింపి రోడ్డుకు మరమ్మతులు చేయించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు తమ వంతుగా సేవలను అందిస్తామని తెలిపారు. గ్రామంలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. గ్రామ ప్రజలకు ఏవీజీ ఫౌండేషన్ పూర్తిస్థాయిలో సేవలను అందిస్తుందని పేర్కొన్నారు. ఏవీజీ ఫౌండేషన్ గ్రామస్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. దీంతో గ్రామస్థులు, ప్రయాణికులు ఏవీజీ ఫౌండేషన్ చైర్మన్ ఆడాల వరలక్ష్మి – గణేష్ లకు అభినందనలు తెలిపారు.

# 26 ఏళ్ల కలయిక ... అవదుల్లేని ఆనందం

• అ 'పూర్వ' మధురస్మృతి
• పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
• చదువులమ్మ బడి - అమ్మ ఒడి
• సమ్మేళనంలో పాల్గొన్న 1997-98 బ్యాచ్ విద్యార్థులు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 ( నగరనిజం) : ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే. యాచారం మండల పరిధిలోని గున్గల్ జిల్లా ఉన్నత పాఠశాలకు చెందిన 10 వ తరగతి 1997– 98 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దేశ, విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. 26 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకేచోట చేరడం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. మానవ జీవితంలో కులమతాలకు అతీతంగా ఉన్నది కేవలం ఒక స్నేహం మాత్రమేనని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయిని ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువలేమన్నారు. ఎవరి ఏ కష్టం వచ్చిన తోటి విద్యార్థులకు అండగా నిలబడాలని నిర్ణయం తీసుకున్నారు. తాము కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఆనాటి తీపీ గుర్తులను నెమరువేసుకున్నారు. 26 సంవత్సరాల తర్వాత ఇలాంటి వేడుక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరూ ఒక్కొక్క రంగంలో సెటిల్ అవ్వడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు తమ జ్ఞాపకాలను తలుచుకుంటూ, స్వీయ చిత్రాలు తీసుకొని సందడిగా, సంతోషంగా ఆడి పాడారు. ఆనాడు గురువులు తమకు బోధించిన బోధనలు సూచించిన మార్గాలు నేర్పిన క్రమశిక్షణనే తమను ప్రస్తుతం సమాజంలో ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడగలిగేలా ప్రేరేపించాయనీ సందర్భంగా పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు సీఎచ్.రేణుక, పి.సుజాత, మంజుల, సుధ, అనురాధ, ఎల్లమ్మ, కృష్ణ, శ్రీనివాస్, ఎండీ తౌఫిక్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చెస్ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా

• గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్,19,(నగర నిజం): సిద్దిపేట జిల్లా స్థాయి సీఎం చెస్ టోర్నమెంట్ ను గజ్వేల్ చెస్ క్లబ్ , సౌజన్యంతో గజ్వేల్ లోని ఐ ఓ సి సి బ్లాక్ లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా మరియు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లు ప్రారంభించడం జరిగింది. అలాగే పోటీలను నిర్వహించిన అనంతరం సాయంత్రం ఆర్డిఓ చంద్రకళ గారు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని చెస్ పోటీలో పాల్గొంటున్న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు అనంతరం చెస్ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన బాలురుల విభాగంలో ప్రథమ బహుమతి వి. సుశాంత్ గజ్వేల్, ద్వితీయ బహుమతి ఎం. చిద్విలాస్ గజ్వేల్, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి వర్షిక గజ్వేల్,ద్వితీయ బహుమతి యు.మాధవి గజ్వేల్, విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ చెస్ అసోసియేషన్ సిద్దిపేట ఇంచార్జ్ ఏలియాస్ రావు,పీడీ స్, నగేష్, భవిత, విజయరేఖ, నాయకులు నక్క రాములు గౌడ్, అజ్గర్, బాలు, విద్యార్థినిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకోని లగచర్ల రైతులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తారా

• ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాము అభివృద్ధి వైపు పయనిస్తుంటే మోకాళ్ళకు అడ్డుపడుతూ ప్రజల్లో సానుభూతి పొందాలని చూస్తున్న బిఆర్ఎస్ నేతల డ్రామాలు రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితి లో లేరని కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రమేష్ గౌడ్ అన్నారు .



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ ,19,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తూ గత పాలనలో చెరువులు కుంటలు కబ్జా కబ్జాలకు గురై అక్రమ నిర్మాణాలు వెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకుని భవిష్యత్తు తరాలకు సహజ సంపదను సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని కానీ కొంతమంది రాజకీయ ముసుగులో ప్రజలను రెచ్చగొట్టి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారన్నారు. గత పాలనలో మల్లన సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల జీవితాలు అగమ్య గోచరంగా మారితే పరామర్శించే నాయకుడు ఆదుకునే నాయకుడే లేదని అధికారం కోల్పోయాక లగచర్ల రైతులు గుర్తొచ్చారా అని గత ప్రభుత్వాన్ని జంగం రమేష్ గౌడ్ ఘాటుగా ప్రశ్నించారు. మల్లన్న సాగర్ భూనిర్వాసిత గ్రామమైన వేములగట్ గ్రామానికి చెందిన రైతు మల్లారెడ్డి తనకు నష్టపరిహారం అందలేదని మనోవేదనతో తన ఇంటి వాసాల తోనే చితి పేర్చి ఆత్మహత్యకు పాల్పడింది మీ పాలనలో కాదా నష్టపరిహారం అందక మీ పాలనలో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడింది గుర్తులేదా అని గత పాలకులను ఘాటుగా ప్రశ్నించారు. అధికారం కోల్పోయాక రైతుల పక్షాన పోరాడుతామని మొసలి కన్నీరు కారుస్తూ లగచర్ల లో రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్ అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కార్యక్రమం

• కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి



కుకునూరు పల్లి మండలం, డిసెంబర్,19,(నగర నిజం): రాయవరం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కంకణాల పోశవ్వ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి .అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్, కోటయ్య, శీను , తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన తిరుపతి రెడ్డి



మర్కుక్ మండలం , డిసెంబర్,19,(నగరనిజం): నరసన్నపేట గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎంబరి మమత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఎంబరి మమత కు వచ్చిన 39 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని అని అన్నారు,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నివర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని సీఎం రేవంత్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తూ ప్రజా మన్నన పొందుతూ ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారం రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితురాలికి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కార్యక్రమం

• 2001-2002 బ్యాచ్ ప్రజ్ఞాపూర్ పూర్వ విద్యార్థిని ,విద్యార్థుల ఆధ్వర్యంలో



రాయపోల్ మండలం, డిసెంబర్, 19,(నగర నిజం): ఎల్కల్ గ్రామానికి చెందిన 2001–2002 బ్యాచ్ ప్రజ్ఞాపూర్ పూర్వ విద్యార్థిని చిన్ననాటి స్నేహితురాలి బాలలక్ష్మి భర్త కొద్ది రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి పూర్వ విద్యార్థిని, విద్యార్థులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి 50వేల రూపాయలు మరియు 50 కిలోల బియ్యం మరియు ఐదు లీటర్ల ఆయిల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడెం కనకయ్య, పొట్ట సామి, రాజు యాదవ్ ,శ్రీరామ్ సత్యనారాయణ, ఎండి యూనుస్, శ్రీలత, రాజేశ్వరి, జ్యోతి ,భార్గవి, సత్యలక్ష్మి, భవాని, తదితరు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడాన్ని ఖండిస్తున్నాం- మెతుకు ఆనంద్-



ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో అక్రమాలు జరిగాయి అంటూ అనవసరంగా కేటీఆర్ పై కేసు పెట్టి A1గా చేర్చటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. దీనిలో ఎక్కడ కూడా డబ్బులు కేటీఆర్ దుర్వినియోగం చేసినట్లు లేదు. హైదరాబాద్ ప్రతిష్ట పెంచే విధంగా ఈ కార్ రేసింగ్ ను హైదరాబాద్కు తీసుకువచ్చిన ఘనత కేటీఆర్ కు దక్కుతుంది. రేవంత్ రెడ్డి తప్పుడు నిర్ణయాలతో మన హైదరాబాద్ పరువు పోవడమే కాకుండా కేటీఆర్ పై అక్రమంగా కేసు పెట్టడాన్ని టిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. మొన్ననే మా లగచర్ల రైతులపై మరియు అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి పై కేసుల విషయం మరచిపోక ముందే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసు పెట్టడం అన్యాయం. చివరికి న్యాయమే గెలుస్తుంది. కేటీఆర్ గారు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని నమ్మకం ఉంది. మాకు న్యాయవ్యవస్థ పై పూర్తి నమ్మకం ఉంది.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
20 శుక్రవారం,డిసెంబర్,2024

# పెంజర్ల గ్రామంలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 19 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్వాలిటిగా,ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, అధికారులు చేస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,సెక్రెటరీ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్ గ్రామంలో ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 19 నగర నిజం ఎన్నికల మేనిపోస్టులో ఇచ్చిన ఆరు పథకాల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి అడుగు వేసిందని,అందులో భాగంగా నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటింటా సర్వేలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ కలిసి ఇంటిటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, మరియు కారోబార్ సురేష్, ఇంద్రమ్మ కమిటీ నెంబర్లు జింకల నరేష్, నవపేట్ అంజలి, పాలకొండ రాధాకృష్ణ, కల్వకోల్ శేఖర్ గౌడ్, తోట మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి గూడలో వకీల్ సాబ్ వీరేందర్ రెడ్డి దశదిన కార్యక్రమం హాజరైన మాజీ జెడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 19 నగర నిజం: కీర్తిశేషులు తాండ్ర వీరేందర్ రెడ్డి అలియాస్ వకీల్ సాబ్ ద్వాదశ దినకర్మ సందర్భంగా కేశంపేట్ మండలంలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో ఆయన స్వగృహంలో జరిగిన తండ్రి దశదిన కార్యక్రమానికి మాజీ జెడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,జయేందర్ రెడ్డి, దయానంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మరికల్‌లో చోరీ

- తులం బంగారం
- 30 వేల నగదు



నారాయణపేట, డిసెంబర్ 19, (నగరనిజం): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో చోరీ జరిగిన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు గ్రామస్తులు తెలిపిన ప్రకారం....మరికల్ గ్రామానికి చెందిన పులిమామిడి కురువ ఆంజనేయులు గురువారం తెల్లవారుజామున 20 తులాల వెండి, ఒక తులం బంగారం,రూ,30 వేల రూపాయల నగదు దొంగలించినట్లు మరికల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కురువ ఆంజనేయులు ఇంట్లో నిద్రిస్తుండగా ఇంటి వెనుక డోర్ నుండి దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాను ధ్వంసం చేసి, బీరువాలో ఉన్న తులం బంగారం,20 తులాల వెండి, చోరీ చేసినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

## షాద్నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు తాండ్ర వీరేందర్ రెడ్డి దినకర్మ కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

- సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 19 నగర నిజం నియోజకవర్గ రాజకీయాల్లో, రైతు పోరాటాల్లో తనకంటూ ప్రత్యేక ముద్రను ఏర్పాటు చేసుకొని అన్ని వర్గాల కోసం న్యాయపోరాటం చేసిన మహోన్నత వ్యక్తిగా షాద్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సీనియర్ నేత దివంగత తాండ్ర వీరేందర్ రెడ్డి పేరు చరిత్రలు చిరస్థాయిగా నిలిచిపోతుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే "చౌలపల్లి ప్రతాప్ రెడ్డి" కొనియాడారు. కీర్తిశేషులు తాండ్ర వీరేందర్ రెడ్డి అలియాస్ వకీల్ సాబ్ ద్వాదశ దినకర్మ సందర్భంగా కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామంలో ఆయన స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, భీశ్వ కిష్టయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, బాబర్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి, సోమిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి, కందివనం సూర్యప్రకాష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, ప్రముఖ న్యాయవాదులు రామకృష్ణారెడ్డి, కరీం, జగన్మోహన్ రెడ్డి, రాజశేఖర్, కంచి రాజగోపాల్, చెంది మహేందర్ రెడ్డి సబియా సుల్తాన, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఎండి ఖాజా పాషా కేపీ, రాఘవేందర్ గౌడ్, కేశంపేట జర్నలిస్టులు లక్ష్మణ్, రమణ, ఆంజనేయులు, రామకృష్ణ, రాజశేఖర్, బొట్టు శీను తదితరులతో పాటు కృష్ణ మహేష్ ప్రజాసేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి, విద్యార్థి నేత జంగారి రవి, తదితరులు హాజరై వీరేందర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

# చిన్న శంకరంపేట,వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్

- సీసీ కెమెరాల వల్ల నేరాలు నియంత్రించవచ్చు
- ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసుల తో సమానం
- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి
- పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి
- జిల్లా ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ .







మెదక్ బ్యూరో/నగరనిజం : వార్షిక తనిఖీల్లో భాగంగా చిన్న శంకరంపేట మరియు వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ తనిఖీ చేసారు. తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను గురించి ఆయా సబ్ ఇన్స్ స్పెక్టరు లను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీంచారు.అనంతరం జిల్లా ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. వారి తో అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ గారికి, సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలన్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విజిబుల్ పోలిసింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.అలాగే సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ జిల్లా లోని ప్రతి పోలీస్ స్టేషన్ ల పరిదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాల వల్ల నేరాలు నియంత్రించవచ్చుని ఒక్క సీసీ కెమేరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ స్వయంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలను పరిశీలించి సిబ్బంది కి పలు సూచనలు చేసినారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి,రామాయంపేట సీఐ .వెంకట రాజాగౌడ్ గౌడ్ , శంకరంపేట ఎస్సై శ్రీ.నారాయణ ,తూప్రాన్ సీఐ .రంగ కృష్ణ ,వెల్దుర్తి ఎస్సై .రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# చేంజ్ మేకర్స్ కన్వేవ్ కార్యక్రమంలో చేంజ్ మేకర్స్ అవార్డు తీసుకున్న తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి




మెదక్ బ్యూరో /నగర నిజం: తూప్రాన్: 2021 నుండి 2024 వరకు స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు , సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు సిఎస్సి , MoHUA సంయుక్తంగా ఢిల్లీలో డిసెంబర్ 19 న సిల్వర్ హెూక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కార్యక్రమంలో డా. సునీత నరైన్(CSE డైరెక్టర్) చేతుల మీదుగా చేంజ్ మేకర్ అవార్డు ను తూప్రాన్ పురపాలక సంఘ కమీషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి ఆయన వెంట ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు పాల్గొని అవార్డు ను అందుకోవడం జరిగింది.

# 28న మాంసం వ్యర్థాల బహిరంగ వేలం

**తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి**



**నగరనిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 19 : డిసెంబర్ 28న మాంసం వ్యర్థాల బహిరంగ వేలం వేయడం జరుగుతుందని, వేలంలో పాల్గొనే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి తెలిపారు. కమిషనర్ ,తాండూర్ మున్సిపాలిటీ పేరుపై డిడి రూ.5 వేలు జతపరిచి, 27వ తేది సాయంత్రం 4 గంటల లోపు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.**

# తాండూర్ నియోజకవర్గ మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు





నగరనిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 19 :ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం రోజు తెలంగాణ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం లో ముందస్తుగా మాల మహానాడు నాయకులను అక్రమ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాల మహానాడు నాయకులను అక్రమంగా అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ అక్రమ అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరని, ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మండలము నుంచి బిఎస్పీ శానప్ప, బ్యాగరి కృష్ణ కుమార్, మాజీ సర్పంచ్ మల్లప్ప, మాజీ సర్పంచ్ జగదీష్. మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ గోవింద్, కాశాప్ప, యాలాల్ మండలము జుంటుపల్లి మాజీ ఉప సర్పంచ్ శేఖర్, లగచర్ల రాములు, హనుమంతు, నర్సింలు, నరేష్, అమృతప్ప, ప్రవీణ్,తాండూర్ పట్టణం, పట్టణ అధ్యక్షులు పటేల్ కిష్టయ్య, రాష్ట్ర నాయకులు పురుషోత్తం, మాజీ సర్పంచ్ మల్లప్ప మాజీ ఉమ్మడి రంగారెడ్డి అధ్యక్షులు నీరటి హనుమంతు, మాజీ సర్పంచ్ కాశప్ప, పెద్దేముల్ మండలం,రమాకాంత్,డీలర్ అంజిలప్ప, నర్సిములు,డీలర్ శ్రీను,బలరామ్, అంజిలప్ప.బి.మల్లేశం, నగేష్, శ్రీనివాస్,బషీరాబాద్ మండలం ,శ్రీనివాస్, విజయ్ కుమార్, శేఖర్, గౌతమ్, జగదీష్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటనకు ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**ఈనెల 22 తేదీన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మెదక్ కేథడ్రల్ చర్చ్ సందర్శన.కుల్చారం మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల లో విద్యార్థినిలతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరు.....జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....**






మెదక్ బ్యూరో /నగర నిజం: డిసెంబర్-19(గురువారం)గురువారం మెదక్ పట్టణంలో, ఈనెల 22వ తారీఖున ఆదివారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన కుల్చారం మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల లో విద్యార్థినిలతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొంటున్న నేపథ్యంలో మెదక్ కేథడ్రల్ చర్చ్ లోని ముందస్తు ఏర్పాట్ల కోసం మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, చర్చ్ ప్రెసిడెంట్ శాంతయ్య, సెక్రెటరీ బోని తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రూట్ మ్యాప్,, పార్కింగ్, చర్చి ఆవరణలో ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చి నిర్వాహకులు, అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మెదక్ పట్టణంలో మెదక్ కేథడ్రల్ చర్చ్ ఈనెల 25వ తారీకు వరకు వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉత్సవాలు నిర్వహించడంలో భాగంగా ఉన్నతాధికారులు తాకిడి మెదక్ జిల్లాలో ఉంటుందని, తెలిపారు. ముందస్తుగా ఈనెల 22వ తారీఖున ఆదివారం గవర్నర్ గారి పర్యటన చర్చి సందర్శిస్తారని, అనంతరం కుల్చారం మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల లో విద్యార్థినిలతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొంటున్న నేపథ్యంలో ఏర్పాట్లలో లోటుపాట్లు కలగకుండా చర్యలు చేపట్టామన్నారు.

# ఉత్సాహంగా సిఎం కప్ పోటీలు




మెదక్ బ్యూరో/ నగర నిజం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సి ఏం కప్ 2024 జిల్లా స్థాయి పోటీలలో నాలుగవ రోజు బాలురు మరియు బాలికల విభాగం లో అథ్లెటిక్ మరియు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. రెండు క్రీడలలో కలిపి మొత్తం 400 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీల ముగింపు సమావేశానికి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సి.ఏం కప్ 2024 జిల్లా స్థాయి క్రీడలలో నాలుగవ రోజు క్రీడల పోటీలు మెదక్ అవుట్డోర్ స్టేడియం మరియు పి.ఎన్.ఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించామని అన్నారు. అథ్లెటిక్స్ లో 23 మంది బాలురు 23 మంది బాలికలు మొత్తం 46 మంది అలాగే షటిల్ బ్యాడ్మింటన్ నందు 8 మంది బాలురు 8 మంది బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.గెలుపొందిన క్రీడాకారులు ఇదే నెల 27వ తేదీ నుండి హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రేపు అనగా తేదీ 20-12-24న మెదక్ స్టేడియంలో పురుషులకు మరియు మహిళలకు చెస్ మరియు యోగ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి దాసరి మధు మరియు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీనివాసరావుతో పాటు పీ.డీలు శ్యామయ్య, రాజేందర్, వినోద్, మరియు వివిధ మండలాల నుండి విచ్చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



నారాయణపేట,డిసెంబర్ 19,( నగరనిజం):నారాయణపేట జిల్లా నర్వ మండలం పాతర్చేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన యువ నాయకులు మక్తల్ శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ముడుమాల బల్ రాం ,ఉషన పోళ్ళ నరసింహులు (నచ్చా), ఉషనపోళ్ళ నాగరాజు, ముడుమాల సోను ,తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, పాతర్చేడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంకాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

- రూ.1500 కోట్లు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- మాజీ సర్పంచుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు
- పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదు
- ఆత్మహత్య చేసుకున్న మాజీ సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలి
- దండుమైలారం తాజా మాజీ సర్పంచ్ రావణమోని మల్లీశ్వరి జంగయ్య



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 (నగరనిజం) : పెండింగులో ఉన్న రూ.1500 కోట్ల రూపాయల బిల్లులను వెంటనే విడుదల చేయాలని దండుమైలారం తాజా మాజీ సర్పంచ్ రావణమోని మల్లీశ్వరి జంగయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం జాప్యం వహించొద్దని అన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ...కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలకు గుర్తింపు తెచ్చిన సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీసిన ఎమ్మెల్యే హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆ అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం హేయమైన చర్య అన్నారు. పెండింగ్ బిల్లులు ఏడాది కాలంగా అడుగుతున్న ఇప్పటివరకు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1500 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచులు సకాలంలో అప్పులు చేసి మరీ అభివృద్ధి పనులను చేపడితే ఇప్పటివరకు చెల్లించకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో కనీసం సర్పంచుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మాజీ సర్పంచులు అప్పులు చేసి మిత్తి కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. అప్పులు చేసి గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తే ఇపుడు ఆ అప్పులు తీర్చలేక, చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రజా సంపదను కొల్లగొడుతున్న మోడీ ప్రభుత్వం

- కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- కమ్యూనిస్టు ఉద్యమాల బలోపేతమే లక్ష్యం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.యాదయ్య
- సీపీఐ(ఎం) జెండాను ఆవిష్కరించిన బి.శంకరయ్య
- ఉత్సాహపూరితంగా తుర్కయంజాల్ సీపీఐ(ఎం) మహాసభలు






ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 ( నగరనిజం ) : ప్రజల సంపదను మోడీ ప్రభుత్వం కొల్లగొడుతూ, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.యాదయ్య విమర్శించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ సీపీఐ(ఎం) ప్రథమ మహాసభలు తుర్కయంజాల్ పట్టణంలోని అరుణ కన్వెన్షన్ హాల్లో గురువారం ఉత్సాహకృతంగా నిర్వహించారు. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ సీనియర్ నాయకులు బి.శంకరయ్య పతాకావిష్కరణ చేయగా ఇటీవల కాలంలో మరణించిన పార్టీ అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి, గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ ప్రజా ఉద్యమాల్లో పని చేసిన నాయకులు, కార్యకర్తలకు ప్రజాస్వామ్యవాదులకు మహాసభ ఘనంగా నివాళులర్పించింది. ఈ మహాసభలకు కే అరుణ్ కుమార్, కె.శారద అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగాళ్ళ భాస్కర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. సామేల్ డి.జగదీష్ లు అబ్జర్వర్లుగా వ్యవహరించారు. జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు పగడాల యాదయ్య మాట్లాడుతూ...పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని బీజేపీ విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభ తుర్కయంజాల్ ప్రాంతంలోని స్థానిక సమస్యలపైన ఎప్పటికప్పుడు పనిచేస్తూ వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల రాజకీయ అవగాహనతో ప్రజలను చైతన్యం చేసి పోరాటానికి సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ మున్సిపల్ కన్వీనర్ డి.కిషన్ గడిచిన మూడేళ్ల కాలంలో ఉద్యమ నిర్మాణ కర్తవ్యాలను, కార్యక్రమాలను మహాసభ ఎదుట ఉంచారు. శాఖలవారీగా చర్చించిన సభ్యులు కార్యదర్శి నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. రానున్న కాలంలో సీపీఎం పార్టీగా ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని, ప్రజా సంఘాల నిర్మాణానికి కృషి చేయాలని, స్థానిక సమస్యలపై ఉద్యమించాలని, మహిళా, విద్యార్థి, యువజన, కార్మిక రంగాల్లో వారి సమస్యల పట్ల నిరంతరం అధ్యయనం చేసి, పార్టీ విస్తరణకు కార్యకర్తల బలోపేతానికి కృషి చేయాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల నరసింహ, నాయకులు అరుణ్ కుమార్, ఆశీర్వాదం, శారద, తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపల్ సీపీఐ(ఎం) నూతన కమిటీ ఎన్నిక

తుర్కయంజాల్ మున్సిపాలిటీ నూతన కమిటీని 9మందితో మహాసభ ఎన్నుకుంది. మున్సిపల్ సీపీఐ(ఎం) కార్యదర్శిగా డి.కిషన్, సభ్యులుగా ఎం.సత్యనారాయణ, కె.అరుణ్‌కుమార్, జె.ఆశీర్వాదం, కె.శ్రీరామమూర్తి, కె.వెంకటకృష్ణ, ఐ.భాస్కర్, కె.శారద, డి.శ్రీధర్‌లను మహాసభ ఎన్నుకుంది.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- ఎంపికలో ఎంటువంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాలి
- అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలి
- కొత్తపల్లి తాజా మాజీ సర్పంచ్ ఎండీ హాబీబుద్దీన్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని కొత్తపల్లి తాజా మాజీ సర్పంచ్ ఎండీ హాబీబుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీలను కూడా గ్రామాల్లో వేశారన్నారు. అందులో నిజమైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం సైతం కేటాయించి, ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్నవారవుతారని తెలిపారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా జరగాలని కోరారు. అర్హులైన వారికి ఇందిరమ్మ మంజూరు చేసి రూ.5 లక్షలతో నిర్మించి ఇవ్వాలన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలన్నారు. మిగిలి ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మూడో రోజూ మార్కెట్ డౌన్

**మరో 502 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్**

**24,200 దిగువన నిఫ్టీ**

ముంబై, డిసెంబర్ 18: యూఎస్ కేంద్ర బ్యాంక్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ సమావేశం నేపథ్యంలో భయాలు తలెత్తడంతో ఇన్వెస్టర్లు వరుసగా మూడో ట్రేడింగ్ సెషన్‌లోనూ భారీ విక్రయాలు జరిపారు. బీఎస్ఈ సెన్సె క్స్ బుధవారం మరో 502 పాయింట్లు క్షీణించి 80,182 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదేబాటలో ఎన్ఎస్ఈ నిఫ్టీ మరో 137 పాయింట్ల నష్టంతో 24,200 పాయింట్ల స్థాయి దిగువన 24,198 పాయింట్ల వద్ద ముగిసింది. మొత్తం వరుస మూడు రోజు ల్లో సెన్సెక్స్ 1,900 పాయింట్లు, నిఫ్టీ 600 పాయింట్ల చొప్పున కోల్పోయాయి. తాజా గా యుటిలిటీస్, క్యాపిటల్ గూడ్స్, మెటల్, బ్యాంకింగ్ రంగాల షేర్లను ఇన్వెస్టర్లు ఆఫ్‌లోడ్ చేశారు. బీఎస్ఈలో ట్రేడయిన షేర్ల లో 2,563 నష్టపోగా, 1,442 స్టాక్స్ లాభపడ్డాయి. యూఎస్ ఫెడ్ పాలసీ నిర్ణయం వెలువడనున్నందున, ముందుజాగ్రత్తగా అమ్మకాలు జరుగుతున్నాయని ట్రేడర్లు తెలిపారు. భారత మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబ డులు తరలివెళుతుండటం, గ్లోబల్ ట్రెండ్ ప్రతికూలంగా ఉండటం స్థానిక మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపిందని చెప్పారు.మంగళవారం విదేశీ ఇన్వెస్టర్లు భారీగా రూ.6,410 కోట్ల విలువైన పెట్టుబడుల్ని వెనక్కు తీసుకోవడంతో మార్కెట్ బౌన్స్ అయితే మరిన్ని అమ్మకాలు జరుగుతాయన్న అంచనాలు ఏర్పడ్డాయన్నారు. రూపాయి మరో సరికొత్త కనిష్ఠస్థాయికి పడిపోవడం కూడా ఈక్విటీ మార్కెట్‌ను ఆందోళనపర్చిందని మెహతా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సి చెప్పా రు. రూపాయి పతనంతో వాణిజ్యలోటు, ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న భయాలు నెలకొన్నాయన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ' ఏసుక్రీస్తు బోధనలు లోకానికి అనుసరణీయం '

- ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడుద్దాం
- ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- ఘనంగా మంగళపల్లిలో సెమీ క్రిస్టమస్ వేడుకలు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 (నగరనిజం) : ఏసుక్రీస్తు బోధనలు లోకానికి అనుసరణీయం అని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడుద్దాం అని అన్నారు. గురువారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని మంగళ్పల్లిలోని మహానయీము ప్రార్థన మందిరంలో పాస్టర్ కె.డేవిడ్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రాండ్ సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ఈ క్రిస్టమస్ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు...క్రిస్మస్ వేడుకలతో ప్రతి ఇంటా శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని అన్నారు. ఏసుక్రీస్తు మార్గం నీతిమంతమైన మార్గం అని అన్నారు. ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఇతరులను ప్రేమించే తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. లౌకిక భారతదేశంలో ప్రతి జాతి, ప్రతి మతం యొక్క స్వేచ్ఛను కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తున్నారు. క్రైస్తవ సోదరులంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య, స్వేచ్ఛాయుతంగా క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రిస్టమస్ వేడుకల్లో తాము భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రైస్తవ సోదరులందరికీ క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రాండ్ సెమీ క్రిస్టమస్ వేడుకల్లో ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ పి.కృపేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పు జంగయ్య, టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, కౌన్సిలర్ నారని మౌనిక సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్, ఎచ్.రాజు, మహేష్, సంఘం సభ్యులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

- విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి
- ఆదిభట్ల నారాయణ స్కూల్ లో మాస్టర్ ఒరేటర్ పోటీలు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 ( నగరనిజం) : విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ఆదిభట్ల మున్సిపాలిటీలోని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ నందు మాస్టర్ ఒరేటర్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు ఇంగ్లీషులో ప్రావీణ్యం గురించి మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ నిర్వహించారు. పోటీలకు మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, చిన్ననాటి నుంచే లక్ష్యాలను ఏర్పర్చుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషిచేయాలని అన్నారు. టాలెంట్ టెస్టులు విద్యార్థులు పోటీ పరీక్షలు రాయడానికి నైపుణ్య సామర్థ్యాలను పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉన్నత లక్ష్యం దిశగా అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. ఇంగ్లీషును బాగా అర్థం చేసుకొని, ఇంగ్లీషులో మాట్లాడేందుకు కృషి చేయాలని సూచించారు. ఇలాంటి పోటీలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న నారాయణ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం స్కూల్ యాజమాన్యం మర్రి నిరంజన్ రెడ్డిని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి, ఏడీఎం మనోహర్, జోనల్ కోఆర్డినేటర్ మోహన్, అకాడమిక్ డీన్ శివరంజని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమిత్‌షా మనువాద ఆలోచనలు మానుకోవాలి

- అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్
- తుర్కయంజాల్ లో సీపీఐ(ఎం) నిరసన, రాస్తారోకో



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 ( నగరనిజం) : కేంద్ర మంత్రి అమిత్ షా ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్ అన్నారు. గురువారం తుర్కయంజాల్ లో సాగర్ రహదారిపై రాస్తారోకో, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ దేశంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అన్నారు. అది జీర్ణించుకోలేని మనువాద పాలకులు కులాధిపత్య,మతాధిపత్య భావజాలాన్ని విస్తరింపచేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని, ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని అన్నారు. ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ ని మేధావిధిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం అవమానిస్తున్నారని అవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ దేశ ప్రధానమంత్రి మోడీ, కేంద్రమంత్రి అమిత్ షాలు ఈ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య, బి సామేల్, డి.జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు ఈ నరసింహ, డి.కిషన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గణేష్, మున్సిపల్ నాయకులు ఎం.సత్యనారాయణ, కే అరుణ్ కుమార్, జె ఆశీర్వాదం, కే శారద, శ్రీరామ్ మూర్తి, భాస్కర్, శ్రీధర్, శారద, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది వీరేందర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



రంగారెడ్డి, డిసెంబర్ 19 ( నగరనిజం ) : స్వర్గీయ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్రెడ్డి అన్నారు. గురువారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో స్వర్గీయ సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్రెడ్డి, భీష్మ కిష్టయ్య, మాజీ జడ్పిచైర్ పర్సన్ తీగల అనితారెడ్డి, షాద్నగర్ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ బాబరాఖాన్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరై ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బగుడు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం న్యాయవాది వీరేందర్ రెడ్డి అనేక సేవలు అంధించారని గుర్తు చేశారు. ఎంతోమంది న్యాయవాదులకు బాసటగా నిలిచారని, వీరేందర్రెడ్డిని ఆదర్శంగా తీసుకొని నేటి న్యాయవాదులు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. వీరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు తాండ్ర శ్రావణ్ రెడ్డి, వారి సతీమణి తాండ్ర విశాల కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. దశదినకర్మలో సీనియర్ నాయకుడు కాశీనాథ్ రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి వెంకట్రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మంత్రి వర్గంలోకి తీసుకోవాలి

- మంత్రి వర్గంలోకి తీసుకొని జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీశైలం యాదవ్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 19 (నగరనిజం) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మంత్రివర్గంలో తీసుకోవాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలం యాదవ్ కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం అభివృద్ధికి నోచుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని అన్నారు. గతంలో రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించాలన్నారు. ఇబ్రహీంపట్నంలో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా మల్ రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా నుండి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. మంత్రి పదవి కేటాయిస్తే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మంత్రి వర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి తప్పకుండా చోటు దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# అయ్యప్ప శరణ సేవా సమితి ఆధ్వర్యంలో 36 రోజులు ఘనంగా ముగిసిన నిత్య అల్పాహార కార్యక్రమం





వనస్థలిపురం/నగర నిజం : అయ్యప్ప శరణ సేవా సమితి వ్యవస్థాపకులు పెసరు ఇంద్రసేనారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో వనస్థలిపురం హుడా కాలనీ పేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు నిత్య అల్పాహారం 36 రోజుల్లో భాగంగా చివరి రోజు బుధవారం నాడు మహా పడిపూజ చేసి అల్పాహారం వితరణ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి గురు స్వామి మాట్లాడుతూ గత ఏడాది నుండి ఇక్కడ అయ్యప్ప స్వాములకు నిత్య అల్పాహారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిత్యాల్పారంలో దాదాపుగా రోజుకి 300 నుండి 400 మంది అయ్యప్ప స్వాములు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ నిత్య అల్పాహారం ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశం హిందూ ధర్మాన్ని కాపాడమేనని అన్నారు. గురుస్వాములు సూచించినట్లు బయట హోటళ్లల్లో స్వాములు తినకూడదని అలా చేస్తే హిందూ ధర్మాన్ని అగౌరపరచినట్లేనని దాన్ని గమనించి తాము ఇక్కడ నిత్య అల్పాహారం చేస్తున్నామని అన్నారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఆ అయ్యప్ప దయ మాపై ఉంటే ఇలాగే ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.చరణ్ రెడ్డి గురు స్వామి,జె.లింగ మల్లు గురు స్వామి, జి. శ్రీను గురు స్వామి, జి.సాయి కుమార్ గధ స్వామి, పి. ప్రభు కన్య స్వామి,శ్రీనాథ్ కన్య స్వామి, అఖిల్ ఆచార్యలు గురు స్వామి, కాలనీ వాసులు, భక్తులు, స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జీసెస్ గ్రేస్ చర్చ్ మినిస్ట్రీస్‌లో సెమీ క్రిష్టమస్ వేడుకలు





- ఆట-పాటలు, నాటకాలతో అలరించిన యువకులు, మహిళలు

ఎల్బీనగర్,డిసెంబర్ 19 (నగరనిజం) :ఎల్బీనగర్‌లో జీసెస్ గ్రేస్ చర్చ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, అర్చ్ బిషప్ డాక్టర్ ఎం.ఎస్ దయానంద్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా బ్రదర్ దేవా నివాస్ పాల్గొని చక్కని ఉపమానాలతో సువార్తను అందించారు. చిన్నారులు, మహిళల ఆట పాటలు, యవ్వనస్తుల నాటకం అందరిని ఆకట్టుకున్నాయి. పలువురు దైవజనులు సువార్త అందజేశారు. యూత్ సభ్యులు, సంఘస్తులతో కలసి అర్చ్ బిషప్ దయానంద్ దంపతులు కేక్ కట్ చేసి అందరికి క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. చివరగా అందరూ కొవ్వొత్తులు వెలిగించి క్రిష్టమస్ సంబరాలకు స్వాగతం పలికారు. క్రిష్టమస్ సందర్భంగా పలువురికి దయానంద్ దంపతులు కొత్త బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మా ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లోక రక్షకుడు పుట్టిన ఈ నెల ఎంతో పవిత్రమైనదని... ఆయనను ప్రార్థిస్తే ఎలాంటి కోరికలైన నెరవేరుతాయని తెలిపారు. ఆ యేసు దయవల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ కు చెందిన పాస్టర్లు, పాస్టరమ్మలు, దైవజనులు, దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కర్మన్‌ఘాట్‌లో ఎస్ఆర్ఎం మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




కర్మన్ ఘాట్ /నగర నిజం : ఎస్ఆర్ఎం మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ప్రముఖ ఇవాంజెలిస్ట్, సిస్టర్ సమత రిబ్కా ఆధ్వర్యంలో కర్మన్ఘాట్ లోని శుభం ప్రెస్టేజ్ లో బుధవారం నాడు సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా క్రిస్మస్ ఆరాధన చక్కని ఉపమానాలతో సువార్తను సిస్టర్ సమత రిబ్కా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెమీ క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ యేసు దయతో ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ కరుణామయుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దైవజనులు, దైవ సేవకులు, విశ్వాసులు, అనేకమంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలో అప్పోజిగూడ గ్రామాన్ని చేర్చాలి

## గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు విన్నపం



మొయినాబాద్ ,డిసెంబర్,19, (నగరనిజం) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నూతన మున్సిపాలిటీ లో భాగంగా మొయినాబాద్ మండలం కొత్త మున్సిపాలిటీ ఏర్పాటుకు ప్రతిపాదనను కృషి చేస్తుండడంతో అందులో అప్పోజి గూడ గ్రామాన్ని చేర్చాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు సమస్యలు విన్నవిస్తూ. మున్సిపాలిటీలో అప్పోజిగూడ గ్రామాన్ని చేర్చాలి గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు విన్నపం...అప్పోజి గూడ గ్రామం గతంలో చిలుకూరు గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉండేది గత ఐదు సంవత్సరాల క్రితం నూతన గ్రామపంచాయతీ ఏర్పడింది అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న అప్పాజీగూడ గ్రామాన్ని నూతన మున్సిపాలిటీలో చేర్చిస్తే అభివృద్ధికి నోచుకుంటుందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో యంగ్ డైనమిక్ లీడర్ శ్రీరామ్ గోరికంటి రాజు సురేష్ గౌడ్ రాంరెడ్డి గొల్లగూడెం రాజు ప్రవీణ్ రెడ్డి కృష్ణ వీరేశం జగపతి కుమారి నరసింహ పద్మరావు కుమార్ యాదయ్య పాండు రాజు గోపాల్ మల్లేష్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష సేవా సంఘం చొరవతో... అబ్దుల్లాపూర్ మెట్టు డబల్ బెడ్రూం నిర్వాసితులకు రిక్వస్ట్ బస్టాప్ ఏర్పాటు

**విజ్ఞప్తి చేసిన వెంటనే బస్టాప్ కొరకు ఏర్పాట్లు చేసిన హయత్ నగర్ డిపో RTC అధికారులు**

**ధన్యవాదాలు తెలిపిన అబ్దుల్లాపూర్ మెట్టు డబుల్ బెడ్రూం నిర్వాసితులు**





అబ్దుల్లాపూర్ మెట్టు ,డిసెంబర్,19, (నగరనిజం) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్రూం నిర్వాసితులు అబ్దుల్లాపూర్ మెట్టు లో 180 మంది కుటుంబాలు ఉన్నాయి..వీరంతా ఒక సొసైటీ గా ఏర్పడి వారి సమస్యలు తీర్చుకునే ప్రయత్నము చేస్తున్నారు. ఇక్కడ జీవిస్తున్న లబ్ధిదారులు నగరం లో ఆయా ప్రదేశాల్లో ఉద్యోగ రీత్యా వెళ్లి వస్తూ ఉంటారు... అందుబాటులో బస్ స్టాప్ లేకపోవటం వలన దూరంగా బస్ దిగి వారి ఇండ్లకు చేరుకునే క్రమంలో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు... ఈ విషయాన్ని సురక్ష దృష్టి కి తీసుకు రాగా... వెంటనే స్పందించిన సురక్ష.. హయత్ నగర్ డిపో RTC అధికారులను కలిసి బస్ స్టాప్ కొరకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. స్పందించిన RTC అధికారులు రిక్వెస్ట్ బస్ స్టాప్ కొరకు సూచిక బోర్డు ను పంపించడం జరిగింది. ఈరోజు డబుల్ బెడ్రూం నిర్వాసితులు సూచిక బోర్డు ను ఏర్పాటు చేసి ఆనందం వ్యక్తం చేశారు. బస్టాప్ కొరకు చొరవ చూపిన సురక్ష సేవా సంఘానికి, హయత్ నగర్ RTC బస్ డిపో అధికారులకు ధన్యవాదాలు తెలియ జేశారు ఈ ఏర్పాటు ఈ కార్యక్రమం లో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్, సభ్యులు యాకూబ్, అబ్దుల్లాపూర్ మెట్ డబల్ బెడ్రూం వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు G.శివాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి N.సోము శంకర్, కమిటీ సభ్యులు వేంకటేశ్వర రావు,సత్యన్నారాయణ, అనురాధ, కల్యాణి, అంజమ్మ, మంగ, కవిత, మంగమ్మ, పూనీ భాయి, సాయి పాల్గొన్నారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE